रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 *Paise*
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ५ जुलै, १९९३/१७ आषाढ़, १९१५ शक | खण्ड ८ |
| No. 2 | New Delhi | Monday | 5th July, 1993/17th Ashada, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 5 జూలై, 1993/17 ఆషాఢ, 1915 శక | సంపుటము 8 |

MINISTRY OF LAW AND JUSTICE

LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th June, 1993/9th Ashada, 1915 Saka

The translations in Telugu of the following, namely :–

(1) The Payment of Wages Act, 1936 (Act 4 of 1936); (2) The Equal Remuneration Act, 1976 (Act 25 of 1976); (3) The Employees Liability Act, 1938 (Act 24 of 1938) and (4) The Minimum Wages Act, 1948 (Act 11 of 1948) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts therof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 28 జూన్, 1993/9 ఆషాఢ, 1915 శక

ఈ క్రింది చట్టములు, అనగా :--

(1) ది పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్టు, 1936 (1936 లోని 4వ చట్టము); (2) ది ఈక్వల్ రెమ్యూనరేషన్ యాక్టు, 1976 (1976 లోని 25వ చట్టము); (3) ది ఎంప్లాయర్స్ లైబిలిటీ యాక్టు, 1938 (1938 లోని 24వ చట్టము) మరియు (4) ది మినిమమ్ వేజెస్ యాక్టు, 1948 (1948 లోని 11వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కనీస వేతనాల చట్టము, 1948

(1948 లోని 11వ చట్టము)

(15 మార్చి, 1948)

కొన్ని ఉద్యోగాలలో వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుటకై నిబంధన చేయుటకైన చట్టము.

కొన్ని ఉద్యోగాలలో వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుట కొరకు నిబంధన చేయుట ఉపయుక్తమైనందున;

ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనము చేయుడమైనది:-

1. (1) ఈ చట్టాన్ని కనీస వేతనాల చట్టము, 1948 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టంలో విషయగతమైన, లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- అర్థాన్వయము.

(ఏ) "కిశోరుడు" అనగా పదునాలుగు సంవత్సరాల వయస్సు పూర్తి అయి, అయితే పదునెనిమిదవ సంవత్సరం పూర్తికానట్టి వ్యక్తియని అర్థము;

(ఏఏ) "వయోజనుడు" అనగా పదునెనిమిది సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వ్యక్తియని అర్థము;

(బీ) "సముచిత ప్రభుత్వము" అనగా,-

(i) కేంద్ర ప్రభుత్వంగాని రైల్వే పాలకవర్గంగాని నిర్వహించుచున్న లేక కేంద్ర ప్రభుత్వ ప్రాధికారం క్రింద లేక రైల్వే పాలకవర్గపు ప్రాధికారం క్రింద నిర్వహించబడుచున్న ఏదేని అనుసూచిత ఉద్యోగానికి సంబంధించి లేక ఏదేని గని, నూనెక్షేత్రం, లేక పెద్ద ఓడరేవుకు, లేక ఏదేని కేంద్ర చట్టము ద్వారా స్థాపించబడిన ఏదేని నిగమమునకు (కార్పొరేషనుకు) సంబంధించి, కేంద్ర ప్రభుత్వమని అర్థము, మరియు

(ii) ఏదేని ఇతర అనుసూచిత ఉద్యోగమునకు సంబంధించి, రాజ్య ప్రభుత్వమని అర్థము;

(బీబీ) "బాలుడు" అనగా పదునాలుగు సంవత్సరాల వయస్సు పూర్తికాని వ్యక్తియని అర్థము;

(సీ) "సమర్థ ప్రాధికారి" అనగా, సముచిత ప్రభుత్వం, రాజపత్రంలో అధిసూచన ద్వారా అట్టి అధిసూచనలో నిర్దిష్టపరచిన అనుసూచిత ఉద్యోగాలలో నియుక్తులైన ఉద్యోగులకు వర్తించు జీవనవ్యయసూచీ సంఖ్యను నిశ్చయించుటకు ఆయా సమయములందు నియమించిన ప్రాధికారియని అర్థము;

(డీ) వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగంలోని ఉద్యోగులకు సంబంధించి "జీవన వ్యయసూచీ సంఖ్య" అనగా

సమర్థ ప్రాధికారి రాజపత్రంలో అధిసూచన ద్వారా అట్టి ఉద్యోగంలోని ఉద్యోగులకు వర్తించు జీవన వ్యయసూచీ సంఖ్యగా నిశ్చయించి ప్రఖ్యాపించిన సూచీ సంఖ్య అని అర్థము;

(ఈ) "నియామకుడు" అనగా, ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన ఏదేని అనుసూచిత ఉద్యోగంలో నేరుగానైనను, మరొక వ్యక్తి ద్వారానైనను, లేక తన తరఫుననైనను, ఎవరేని ఇతర వ్యక్తి తరఫుననైనను, ఒకరిని లేక అంతకు ఎక్కువ మంది ఉద్యోగులను నియోగించు ఎవరేని వ్యక్తియని అర్థము; ఈ పదపరిధియందు 26వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3)లో తప్ప, ఈ క్రింది వారు చేరియుందురు:-

(i) ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన, ఏదేని అనుసూచిత ఉద్యోగం కొనసాగుచున్న ఫ్యాక్టరీ విషయంలో - ఫ్యాక్టరీల
1936 లోని 4· చట్టము, 1948 లోని 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (యఫ్) క్రింద, ఫ్యాక్టరీ మేనేజరుగా పేర్కొనబడిన ఎవరేని వ్యక్తి;

(ii) భారతదేశంలోని ఏదేని ప్రభుత్వ నియంత్రణాధీనంలో ఉండి చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడినట్టి ఏదేని అనుసూచిత ఉద్యోగం విషయంలో - ఉద్యోగుల పర్యవేక్షణ, నియంత్రణల కొరకు ఆ ప్రభుత్వం నియమించినట్టి వ్యక్తి, లేక ప్రాధికారి, లేదా ఏ వ్యక్తినిగాని, ప్రాధికారినిగాని అట్లు నియమించనియెడల, శాఖాధిపతి;

(iii) ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ అధీనంలో ఉండి ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడినట్టి ఏదేని అనుసూచిత ఉద్యోగం విషయంలో - ఉద్యోగుల పర్యవేక్షణ, నియంత్రణల కొరకు అట్టి ప్రాధికార సంస్థ నియమించిన వ్యక్తి లేదా ఏ వ్యక్తిని అట్లు నియమించనియెడల, ఆ స్థానిక ప్రాధికార సంస్థయొక్క ముఖ్య కార్యపాలకాధికారి;

(iv) ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన ఏదేని అనుసూచిత ఉద్యోగం కొనసాగించెడి మరే ఇతర సందర్భంలోనైనను, ఉద్యోగుల పర్యవేక్షణ నియంత్రణల కొరకు గాని, వేతనాల చెల్లింపు కొరకు గాని సొంతదారుకు బాధ్యుడైన ఎవరేని వ్యక్తి.

(యఫ్) "విహిత" అనగా, ఈ చట్టము క్రింద చేసిన నియమాల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జీ) "అనుసూచిత ఉద్యోగము" అనగా, అనుసూచిలో నిర్దిష్టపరచిన ఉద్యోగం, లేక అట్టి ఉద్యోగంలో భాగంగానున్న పనిలోని ఏదేని ప్రక్రియ లేక శాఖ అని అర్థము;

(హెచ్) "వేతనము" అనగా (అభివ్యక్తమైనదైనను, గర్భితమైనదైనను) ఉద్యోగపు కాంట్రాక్టులోని నిబంధనలను నెరవేర్చినచో, అట్టి ఉద్యోగంలో నియుక్తుడైన ఎవరేని వ్యక్తికి అతని ఉద్యోగం విషయంలో, లేక అట్టి ఉద్యోగంలో చేసిన పని విషయంలో చెల్లించవలసినట్టి, డబ్బు రూపంలో తెలుపుటకు వీలున్న ప్రతిమూల్యమంతయు అని అర్థము; ఈ పదపరిధియందు ఇంటి అద్దె, బత్తెం చేరియుండును, కాని ఈ క్రిందివి చేరవు-

(i) (ఎ) ఏదేని గృహవసతి, *వెలుతురు మరియు వైద్య పరిచర్యల ఏర్పాటు యొక్క విలువ, లేక

(బీ) సముచిత ప్రభుత్వం సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా మినహాయించిన ఏదేని ఇతర సదుపాయం లేక ఏదైన సేవయొక్క విలువ.

(ii) ఏదేని పింఛను నిధికిగాని, భవిష్యనిధికిగాని, ఏదేని సాంఘిక భీమా పథకం క్రింద గాని నియామకుడు చెల్లించెడు ఏదేని అభిదాయము;

(iii) ఏదేని ప్రయాణబత్యెం, లేక ఏదేని ప్రయాణపు రాయితీ యొక్క విలువ;

(iv) నియుక్తుడైన వ్యక్తియొక్క ఉద్యోగ స్వభావమునుబట్టి అతడు చేయవలసిన ప్రత్యేక ఖర్చును భరించుటకు గాను అతనికి చెల్లించిన ఏదేని మొత్తం; లేక

(v) సేవోన్ముచనప్పు చెల్లించవలసిన ఏదేని ఉపదానము (గ్రాట్యుటీ).

(ఐ) "ఉద్యోగి" అనగా, వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగంలో, ఏదేని కౌశలంతో కూడినదైనను లేనిదైనను, శరీర శ్రమతో కూడినదైనను, గుమాస్తా సంబంధమైనదైనను పనిచేయుటకు కిరాయికి గాని, పారితోషికమునకు గాని నియుక్తుడైన ఎవరేని వ్యక్తి అని అర్థము; ఈ పదపరిధియందు, బాహ్య-కార్మికునకు ఎవరేని ఇతర వ్యక్తి తన వ్యాపార లేక వర్తక ప్రయోజనాల కొరకు విక్రయించుటకై ఏవేని వస్తువులను గాని సామగ్రిని గాని తయారుచేయుటకు, శుభ్రంచేయుటకు, కడుగుటకు, పరివర్తనం చేయుటకు, అలంకరించుటకు, తుదిరూపమిచ్చుటకు, మరమ్మత్తు చేయుటకు, అనుకూల పరచుటకు లేక ఇతర విధముగ ప్రసంస్కరించుటకు (ప్రాసెస్ చేయుటకు) ఇచ్చి యుండి అట్టి ప్రసంస్కరణ (ప్రాసెస్‌ను) అట్టి బాహ్య-కార్మికుని ఇంటిలోగాని ఆ ఇతర వ్యక్తి నియంత్రణ లేక నిర్వహణాధీనంలోగల ఆవరణకానట్టి ఏదేని ఇతర ఆవరణలోగాని సాగించవలసియున్నయెడల, అట్టి బాహ్య-కార్మికుడు చేరియుండును; మరియు సముచిత ప్రభుత్వం, ఉద్యోగియని ప్రఖ్యాపించిన ఉద్యోగి కూడ చేరి యుండును; కాని సంఘ సాయుధ బలములలోని ఏ సభ్యుడును చేరియుండడు.

3. (1) సముచిత ప్రభుత్వం ఇందు ఇటు పిమ్మట నిబంధించిన రీతిగా,— వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుట.

(ఏ) అనుసూచి భాగం 1లో గాని, భాగం 2లో గాని నిర్దిష్టపరచిన ఉద్యోగంలో, లేక 27వ పరిచ్ఛేదం క్రింద అధిసూచన ద్వారా ఏ భాగంలోనైనను చేర్చిన ఉద్యోగంలో నియుక్తులైన ఉద్యోగులకు చెల్లింపదగిన వేతనాల కనీసపు రేట్లను నియతం చేయవలెను:

అయితే, సముచిత ప్రభుత్వం, అనుసూచి భాగం 2లో నిర్దిష్టపరచిన ఉద్యోగంలో నియుక్తులైన ఉద్యోగుల విషయంలో, ఈ ఖండం క్రింద వేతనాల కనీసపు రేట్లను రాజ్యమంతటికి నియతం చేయుటకు బదులు, రాజ్యంలోని ఒక భాగానికిగాని, మొత్తం రాజ్యంలో లేక అందలి భాగంలో ఏవేని నిర్దిష్ట కోవకు లేక కోవలకు చెందిన ఉద్యోగానికి గాని అట్టి రేట్లను నియతం చేయవచ్చును;

---

*లైటు

(బీ) అట్లు నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లను ఐదు సంవత్సరాలకు మించకుండ తాము సబబని భావించునట్టి అంతరావధులలో, పునర్విలోకనం చేయవలెను మరియు ఆవశ్యకమైనచో ఆ కనీసపు రేట్లను పునరీక్షించవలెను:

అయితే, సముచిత ప్రభుత్వం ఏదేని అనుసూచిత ఉద్యోగం విషయంలో తాను నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లను ఏ కారణంవల్లనైనను, ఐదు సంవత్సరాల అంతరావధిలో పునర్విలోకనం చేయనియెడల, సదరు ఐదు సంవత్సరాల కాలావధి ముగిసిన పిమ్మట ఆ కనీసపు రేట్లను పునర్విలోకనం చేయుట నుండి గాని, అవశ్యకమగుచో వాటిని పునరీక్షించుట నుండి గాని సముచిత ప్రభుత్వమును ఈ ఖండంలో నున్నదేదియు నివారించునదిగా భావించరాదు; వాటిని అట్లు పునరీక్షించు వరకు, సదరు ఐదు సంవత్సరాల కాలావధి ముగియుటకు అవ్యవహిత పూర్వం అమలునందున్న కనీసపు రేట్లు కొనసాగుచుండును.

(1ఏ) ఉపపరిచ్ఛేదం (1)లో ఏమియున్నప్పటికిని, ఏదేని అనుసూచిత ఉద్యోగంలో మొత్తం రాజ్యంలో వెయ్యికంటె తక్కువ మంది ఉద్యోగులు పనిచేయుచున్నచో సముచిత ప్రభుత్వం అట్టి అనుసూచిత ఉద్యోగం విషయంలో, వేతనాల కనీసపు రేట్లను నియతం చేయకుండ ఉండవచ్చును. అయితే, సముచిత ప్రభుత్వం ఎప్పుడైనను ఈ విషయంలో పరిశీలన జరిపిన పిమ్మట లేక జరిపించిన పిమ్మట, వేతనాల కనీసపు రేట్లను తాము నియతం చేయని ఏదేని అనుసూచిత ఉద్యోగంలో ఉద్యోగుల సంఖ్య వేయి లేక అంతకంటె ఎక్కువకు పెరిగినదని తెలిసికొనినచో, అట్లు తెలిసికొనిన పిమ్మట నేలైనంత త్వరగ అట్టి ఉద్యోగంలోని ఉద్యోగులకు చెల్లించవలసిన వేతనాల కనీసపు రేట్లను నియతం చేయవలెను.

(2) సముచిత ప్రభుత్వం, ఈ క్రింద తెలిపిన కనీసపు రేటును నియతం చేయవచ్చును:-

(ఎ) కాలానుపాతమైన పనికి వేతనాల కనీసపు రేటు (ఇందు ఇటు పిమ్మట "కనీస కాలానుపాత రేటు" అని పేర్కొనడమైనది);

(బీ) మాత్రానుపాతమైన పనికి వేతనాల కనీసపు రేటు (ఇందు ఇటు పిమ్మట "కనీస మాత్రానుపాతరేటు" అని పేర్కొనడమైనది);

(సీ) మాత్రానుపాతమైన పనిలో నియుక్తులైన ఉద్యోగులకు కాలానుపాతమైన పని ప్రాతిపదికపై వేతనాల కనీసపు రేటు వర్తించునట్లు చేయు నిమిత్తం, అట్టి ఉద్యోగుల ప్రతిమూల్యపు కనీస రేటు (ఇందు ఇటు పిమ్మట "గ్యారంటీ కాలానుపాతరేటు" అని పేర్కొనడమైనది);

(డీ) ఉద్యోగులు చేసిన అదనపు కాలపు పని విషయంలో అన్యథా వర్తింపదగియుండెడి కనీసపు రేట్లకు బదులుగా వర్తించు (కాలానుపాతరేటుగాని, మాత్రానుపాతరేటుగాని) కనీసపు రేటు (ఇందు ఇటు పిమ్మట "అదనపు కాలపురేటు" ("ఓవర్‌టైం రేటు") అని పేర్కొనడమైనది).

(2ఏ) ఏదేని అనుసూచిత ఉద్యోగంలో నియుక్తులైన ఎవరేని ఉద్యోగులకు చెల్లింపదగిన వేతనాల రేట్లకు సంబంధించిన ఏదేని పారిశ్రామిక వివాదం విషయంలో,
1947లోని 14. పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద ట్రిబ్యునలు లేక జాతీయ ట్రిబ్యునలు సమక్షంలోగాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర

శాసనం క్రింద ఎవరేని అటువంటి ప్రాధికారి సమక్షంలో గాని ఏదేని చర్య అపరిష్కృతమైయుండి, లేక ఏదేని ట్రిబ్యునలు, జాతీయ ట్రిబ్యునలు లేక అట్టి ప్రాధికారి చేసిన అధినిర్ణయం అమలులో ఉండి, ఆ అనుసూచిత ఉద్యోగం విషయంలో వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుచు లేక పునరీక్షించుచు అట్టి చర్య అపరిష్కృతమైయుండగా లేక అట్టి అధినిర్ణయం అమలులో ఉండగా అధిసూచనను జారీచేసినచో, అప్పుడు ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, అట్లు నియతం చేసిన లేక పునరీక్షించిన వేతనాల కనీసపు రేట్లు ఆ చర్య అపరిష్కృతమై యుండి దానిలో చేసిన అధినిర్ణయం అమలులోనున్న కాలావధిలో, లేక సందర్భాను సారంగా ఆ అధిసూచన అధినిర్ణయం అమలులోనున్న కాలావధిలో జారీయైయుండిన యెడల, ఆ కాలావధిలో, ఆ ఉద్యోగులకు వర్తించవు; మరియు అట్టి చర్య లేక అధినిర్ణయం అనుసూచిత ఉద్యోగంలోని ఉద్యోగులందరికి చెల్లింపదగిన వేతనాల రేట్లకు సంబంధించినదైనయెడల, సదరు కాలావధిలో అట్టి ఉద్యోగం విషయంలో వేతనాల కనీసపు రేట్లు ఏవియు నియతం చేయబడరాదు, లేక పునరీక్షించబడరాదు.

(3) ఈ పరిచ్ఛేదం క్రింద వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుటలో, లేక పునరీక్షించుటలో,-

(ఏ) (i) వేరువేరు అనుసూచిత ఉద్యోగాలకు;

(ii) ఒకే అనుసూచిత ఉద్యోగంలో వేరువేరు కోవలకు చెందిన పనికి,

(iii) వయోజనులకు, కిశోరులకు, బాలురకు మరియు శిక్షణార్థులకు (అప్రెంటిస్‌లకు);

(iv) వేరువేరు ప్రాంతాలకు

వేతనాల కనీసపు రేట్లను వేరువేరుగా నియతం చేయవచ్చును.

(బీ) ఈ క్రింద పేర్కొనిన ఏదేని ఒకటి, లేక అంతకెక్కువ వేతన కాలావధులకు వేతనాల కనీసపు రేట్లను నియతం చేయవచ్చును, అవేవనగా:-

(i) గంటచొప్పున,

(ii) దినంచొప్పున;

(iii) మాసంచొప్పున, లేక

(iv) విహితపరచినట్టి మరేదేని అంతకెక్కువ వేతనకాలావధి మరియు దినానికి లేక, మాసానికి ఇంత అని అట్టి రేట్లను నియతం చేసినచో, సందర్భాను సారంగా, మాసానికి గాని, దినానికి గాని వేతనాలను లెక్కకట్టు రీతిని సూచించ వచ్చును:

అయితే, వేతనాల చెల్లింపు చట్టము, 1936 లోని 4వ పరిచ్ఛేదం క్రింద ఏవేని వేతనకాలావధులు నియతమైనయెడల నాటి ననుసరించి కనీస వేతనాలను నియతం చేయవలెను. 1948 లోని 63.

4. (1) అనుసూచిత ఉద్యోగాల విషయంలో 3వ పరిచ్ఛేదం క్రింద సముచిత ప్రభుత్వం నియతం చేసిన, లేక పునరీక్షించిన వేతనాల కనీసపు రేటు ఈ క్రింది వాటితో కూడియుండవచ్చును:- వేతనాల కనీసపు రేటు.

(i) వేతనాల మూలరేటు మరియు అట్టి కార్మికులకు వర్తింపదగిన జీవనవ్యయసూచీ సంఖ్యలో కలుగు మార్పుకు ఆచరణీయమైనంత దరిదాపుగ సరిపోవునట్లు సముచిత ప్రభుత్వం ఆదేశించునట్టి అంతరావధులలోను, అట్టి రీతిగాను సర్దుబాటు చేయవలసియుండు రేటు చొప్పున ప్రత్యేక బత్తెము (ఇందు ఇటు పిమ్మట జీవనవ్యయ బత్తెంగా పేర్కొనడమైనది) లేక

(ii) జీవనవ్యయ బత్తెంలో గాని అట్టి బత్తెం లేకుండ గాని వేతనాల మూలరేటు మరియు ఆవశ్యక వస్తువులను రాయితీ రేట్లకు సరఫరా చేయుటకు ప్రాధికారమొసగబడినయెడల అట్టి రాయితీల నగదు విలువ;

(iii) మూలరేటు, జీవనవ్యయ బత్తెం, మరియు రాయితీల నగదు విలువ ఏదేని ఉన్నచో, అది- ఇవన్నియు కలిసియుండదగు రేటు.

(2) జీవనవ్యయ బత్తెమును మరియు రాయితీ రేట్లకు ఆవశ్యక వస్తువులను సరఫరాచేయు విషయంలో, రాయితీల నగదు విలువను, సముచిత ప్రభుత్వం నిర్దిష్టపరచునట్టి అంతరావధులలోను, వారు ఇచ్చునట్టి ఆదేశాల ననుసరించియు, సమర్థ ప్రాధికారి సంగణన చేయవలెను.

కనీస వేతనాలను నియతం చేయుటకు మరియు పునరీక్షించుటకు ప్రక్రియ.

5. (1) ఈ చట్టము క్రింద ప్రప్రథమంగా ఏదేని అనుసూచిత ఉద్యోగం విషయంలో వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుటలో, లేక అట్లు నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లను పునరీక్షించుటలో, సముచిత ప్రభుత్వం-

(ఏ) అట్లు నియతంచేయు, లేక సందర్భానుసారంగా పునరీక్షించు విషయంలో పరిశీలనలు జరిపి సలహా నొసగుటకు, ఆవశ్యకమగునని తాము భావించునన్ని కమిటీలను, సబ్-కమిటీలను నియమించవలెను, లేక

(బీ) తన ప్రతిపాదనలను వాటి వర్తింపునకు గురికాగల వ్యక్తుల సమాచారం కొరకు రాజపత్రంలో అధిసూచన ద్వారా ప్రచురించి, ఆ అధిసూచన తేదీ నుండి రెండు మాసాలకు తక్కువ కాకుండ ఏ తేదీన ఆ ప్రతిపాదనలు పర్యాలోచింపబడునో నిర్దిష్టపరచవలెను.

(2) ఉపపరిచ్ఛేదం (1)లోని ఖండం (ఏ) క్రింద నియమించిన కమిటీ, లేక కమిటీల సలహాను, లేక సందర్భానుసారంగా, ఆ ఉపపరిచ్ఛేదపు ఖండం (బీ) క్రింద అధిసూచనలో నిర్దిష్టపరచిన తేదీకి పూర్వం తమకు అందిన విన్నపాలను పర్యాలోచించిన పిమ్మట, సముచిత ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా ప్రతియొక అనుసూచిత ఉద్యోగం విషయంలో వేతనాల కనీసపు రేట్లను నియతం చేయవచ్చును; లేక సందర్భానుసారంగా, పునరీక్షించవచ్చును మరియు అట్టి అధిసూచనలో వేరు విధంగా నిబంధించియున్ననే తప్ప, అది జారీ అయిన తేదీ నుండి మూడుమాసాలు ముగియగనే ఆ రేట్లు అమలులోనికి వచ్చును:

అయితే సముచిత ప్రభుత్వం వేతనాల కనీసపు రేట్లను ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (బీ)లో నిర్దిష్టపరచిన పద్ధతి ప్రకారం పునరీక్షించవలెనని ప్రతిపాదించినయెడల సముచిత ప్రభుత్వం సలహా బోర్డును కూడ సంప్రదించవలెను.

6. (సలహా కమిటీలు మరియు సబ్-కమిటీలు) కనీస వేతనాల (సవరణ)
1957 లోని 30. చట్టము, 1957, 5వ పరిచ్ఛేదం ద్వారా రద్దు చేయడమైనది.

**సలహా బోర్డు.**

7. 5వ పరిచ్ఛేదం క్రింద నియమించిన కమిటీల, మరియు సబ్-కమిటీల పనిని సమన్వయపరచి, వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుటలోను, పునరీక్షించుటలోను సముచిత ప్రభుత్వమునకు సాధారణంగ సలహా నొసగుటక్కై సముచిత ప్రభుత్వం ఒక సలహా బోర్డును నియమించవలెను.

**కేంద్ర సలహా బోర్డు.**

8. (1) ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లను నియతం చేయుటలోను పునరీక్షించుటలోను ఇతర విషయాలలోను కేంద్ర మరియు రాజ్య ప్రభుత్వాలకు సలహా నొసగుటకును, సలహాబోర్డుల పనిని సమన్వయపరచుటకును కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్ర సలహా బోర్డును నియమించవలెను.

(2) కేంద్ర సలహా బోర్డు అనుసూచిత ఉద్యోగాలలో నియామకులకును ఉద్యోగులకును చెరి సమానం ప్రాతినిధ్యం ఉండునట్లు కేంద్ర ప్రభుత్వం నామనిర్దేశం చేయునంతమంది వ్యక్తులతోను, మొత్తం సభ్యులలో మూడింట ఒకవంతుకు మించకుండునంతమంది స్వతంత్ర వ్యక్తులతోను కూడి యుండవలెను, కేంద్ర ప్రభుత్వం అట్టి స్వతంత్ర వ్యక్తులలో నుండి ఒకరిని బోర్డు అధ్యక్షుడుగా (ఛెయిర్మన్‌గా) నియమించవలెను.

**కమిటీలు మొదలైన వాటి ఏర్పాటు.**

9. ఒక్కొక్క కమిటీ, ఒక్కొక్క సబ్‌కమిటీ మరియు సలహాబోర్డు, అనుసూచిత ఉద్యోగాలలో నియామకులకును, ఉద్యోగులకును చెరిసమానం ప్రాతినిధ్యం ఉండునట్లు సముచిత ప్రభుత్వం నామనిర్దేశం చేయునంతమంది వ్యక్తులతోను మొత్తం సభ్యుల్లో మూడింట ఒకవంతుకు మించకుండునంతమంది స్వతంత్ర వ్యక్తులతోను కూడియుండవలెను. సముచిత ప్రభుత్వం అట్టి స్వతంత్ర వ్యక్తుల్లో నుండి ఒకరిని అధ్యక్షుడుగా నియమించవలెను.

**తప్పులను సరిదిద్దుట.**

10. (1) ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లను నియతంచేయుచు, లేక పునరీక్షించుచు ఇచ్చిన ఏదేని ఉత్తరువును వ్రాయుటలో లేక, లెక్కకట్టుటలో వచ్చిన పొరపాట్లను గాని, ఏదేని అనుద్దిష్టమైన ప్రమాదము వలన లేక లోపం వలన ఏర్పడిన తప్పులను గాని సముచిత ప్రభుత్వం ఎప్పుడైనను రాజపత్రంలో అధిసూచన ద్వారా సరిదిద్దవచ్చును.

(2) అట్టి ప్రతియొక అధిసూచనను, అది జారీ అయిన పిమ్మట వీలైనంత త్వరగ సమాచారం కొరకు సలహాబోర్డు సమక్షంలో ఉంచవలెను.

**వస్తు రూపంలో వేతనాలు.**

11. (1) ఈ చట్టము క్రింద చెల్లించవలసిన కనీసపు వేతనాలను నగదు రూపంలో చెల్లించవలెను.

(2) వేతనాలను పూర్తిగాగాని కొంతమేరకు గాని వస్తు రూపంలో చెల్లించుట ఆచారమైయున్నయెడల, కేసు పరిస్థితులనుబట్టి అట్లు చెల్లించుట ఆవశ్యకమని సముచిత ప్రభుత్వం అభిప్రాయపడినచో, ఆ ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, కనీసపు వేతనాలను పూర్తిగా గాని కొంతమేరకు గాని వస్తు రూపంలో చెల్లించుటకు ప్రాధికార మొసగవచ్చును.

(3) ఆవశ్యక వస్తువులను రాయితీ రేట్లకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయవలెనని సముచిత ప్రభుత్వం అభిప్రాయపడినచో, సముచిత ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా అట్టి వస్తువులను రాయితీ రేట్లకు సరఫరా చేయు ఏర్పాటు చేయుటకై ప్రాధికార మొసగవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదములు (2) మరియు (3)ల క్రింద ప్రాధికారమొసగిన వస్తు రూపంలోని వేతనాల యొక్కయు, ఆవశ్యక వస్తువులను రాయితీ రేట్లకు సరఫరా చేయు విషయంలో రాయితీల యొక్కయు నగదు విలువను విహిత రీతిగా అంచనా వేయవలెను.

వేతనాలు కనీస రేట్ల చొప్పున చెల్లించవలసి యుండుట.

12. (1) ఏదేని అనుసూచిత ఉద్యోగం విషయంలో 5వ పరిచ్ఛేదం క్రింది అధిసూచన అమలులోనున్నయెడల, నియామకుడు అతని క్రింద ఏదేని అనుసూచిత ఉద్యోగంలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగికి, అట్టి అధిసూచన ద్వారా ఆ ఉద్యోగంలో ఆ వర్గమునకు చెందిన ఉద్యోగులకు నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లకంటె తక్కువకాని రేటు చొప్పున, ప్రాధికృతమైనవి తప్ప ఎట్టి తగ్గింపులు లేకుండ, విహితపరచినట్టి గడువులోను అట్టి షరతులకు లోబడి చెల్లించవలెను.

1936 లోని 4.

(2) ఈ పరిచ్ఛేదంలో నున్నదేదియు, వేతనాల చెల్లింపు చట్టము, 1936 లోని నిబంధనలకు భంగము కలిగించదు.

మామూలు పని దినపు గంటలను నియతం చేయుట మొదలగునవి.

13. (1) ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగం గురించి సముచిత ప్రభుత్వం—

(ఏ) మామూలు పని దినానికి ఒకటి, లేక అంతకెక్కువ నిర్దిష్ట విరామ సమయాలతో సహా పనిగంటల సంఖ్యను నియతం చేయవచ్చును;

(బీ) ఉద్యోగులందరికి గాని, ఏదేని నిర్దిష్ట వర్గమునకు చెందిన ఉద్యోగులకు గాని ప్రతి ఏడు దినముల కాలావధిలో ఒక విశ్రాంతి దినము ఉండ వలెననియు, అట్టి విశ్రాంతి దినాలకు సంబంధించి ప్రతిమూల్యం చెల్లించవలెననియు నిబంధన చేయవచ్చును;

(సీ) విశ్రాంతి దినమున పనిచేసినందుకు అదనపు కాలపు ఓవర్‌టైం రేటుకు తక్కువకాని రేటు చొప్పున చెల్లించుట కొరకై నిబంధన చేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదం (1) లోని నిబంధనలు ఈ క్రింది వర్గములకు చెందిన ఉద్యోగులకు విహితపరచబడునట్టి మేరకు, అట్టి షరతులకు లోబడి మాత్రమే వర్తించును:—

(ఏ) అర్జెంటు పనిలోగాని ముందుగా ఊహింపజాలని, లేక నివారింప జాలని ఏదేని అత్యయిక పరిస్థితిలోగాని పనిచేయుచున్న ఉద్యోగులు;

(బీ) సంబంధిత ఉద్యోగంలో సాధారణంగా పనిచేయుటకు నిబంధించిన పరిమితులను మించి తప్పనిసరిగా జరుపవలసిన సన్నాహక, లేక పూరక స్వభావంగల పనిచేయుచున్న ఉద్యోగులు;

(సీ) తమ ఉద్యోగం తప్పనిసరిగా విరామసహితమైనదైన ఉద్యోగులు;

(డీ) సాంకేతిక కారణాలనుబట్టి డ్యూటీ సమయం ముగియుటకు పూర్వమే పూర్తిచేయవలసిన ఏదేని పనిచేయుచున్న ఉద్యోగులు;

(ఈ) ప్రాకృతిక శక్తుల యొక్క అనియమిత చర్యపై, ఆధారపడిన సమయాలలో తప్ప సాగింపబడజాలని పనిచేయుచున్న ఉద్యోగులు;

(3) ఎవరేని ఉద్యోగి డ్యూటీ (కర్తవ్యము) యొక్క దినసరి గంటలలో, లేక ఆ ఉద్యోగికి అట్లు దినసరి డ్యూటీ గంటలేవియు లేనిచో డ్యూటీ గంటలలో ఆ ఉద్యోగి డ్యూటీలో ఉన్నప్పటికిని, శారీరక కార్యకలాపం గాని నిర్విరామ సావధానత గాని ఉండనవసరంలేని కాలావధులు అందు సామాన్యంగా చేరియున్నవను ఆధారంపై సముచిత ప్రభుత్వం ఆ ఉద్యోగి యొక్క ఉద్యోగం తప్పనిసరిగా విరామసహితమైనదని ప్రఖ్యానించినపుడు, ఉపపరిచ్ఛేదం (2) లోని ఖండం (సీ) నిమిత్తం, ఆ ఉద్యోగి ఉద్యోగం తప్పనిసరిగ విరామ సహితమైనదగును.

14. (1) ఈ చట్టము క్రింద తన వేతనాల కనీసపు రేటు గంటకు లేక దినానికి లేక విహితపరచబడినట్లు అంతకెక్కువ వేతన-కాలావధికి ఇంత అని నియతం చేయబడిన ఎవరేని ఉద్యోగి ఏదేని దినమున మామూలు ఒక పనిదినం అగునన్ని గంటల కంటె ఎక్కువసేపు పనిచేసినయెడల, అట్లు పనిచేసిన ప్రతి గంటకు, లేక అందలి భాగానికి ఈ చట్టము క్రింద గాని, తత్సమయమున అమలునందున్న సముచిత ప్రభుత్వం యొక్క ఏదేని శాసనం క్రింద గాని నియతం చేయబడిన అదనపు కాలపు (ఓవర్‌టైం) రేటు చొప్పున, ఇందులో ఏది ఎక్కువ అగునో అట్టి రేటు చొప్పున, నియామకుడు అతనికి చెల్లించవలెను. అదనపు కాలము (ఓవర్‌టైం).

(2) ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 59వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తింపదగు ఏ విషయంలోనైనను, ఈ చట్టంలోనున్నదేదియు ఆ నిబంధనల అమలుకు భంగం కలిగించదు. 1948 లోని 63.

15. ఈ చట్టము క్రింద తన వేతనాల కనీసపు రేటు దినానికి ఇంత అని నియతం చేయబడిన ఎవరేని ఉద్యోగి, తాను పనిలో నియుక్తుడైన ఏ దినమున నైనను మామూలుగ ఒక పని దినం అగునన్ని గంటల కంటె తక్కువ సేపు పనిచేసినచో, ఇందు ఇటుపిమ్మట నిబంధనలు వేరు విధంగా ఉన్ననే తప్ప, ఆ దినానికి అతడు చేసిన పని విషయంలో మామూలు పని దినమంతయు పనిచేసియుండిన ఎట్లో అట్లే వేతనం పొందుటకు అతనికి హక్కు ఉండును: మామూలు పనిదినం కంటె తక్కువ సేపు పనిచేసిన కార్మికుని వేతనము.

అయితే,

(i) అతడు పనిచేయక పోవుటకు కారణం, నియామకుడు అతనికి పని ఈయకుండుటకాక, పనిచేయుట అతనికి ఇష్టం లేకుండుటయే అయిన ఏ సందర్భంలోనైనను;

(ii) విహితపరచబడునట్టి ఇతర సందర్భాలలోను, అట్టి పరిస్థితులలోను

మామూలు పూర్తి పనిదినానికి వేతనం పొందుటకు అతనికి హక్కు ఉండదు.

16. ఎవరేని ఉద్యోగి ప్రతి పనికి వేరువేరు వేతనాల కనీసపు రేటు వర్తించు రెండు లేక అంతకు ఎక్కువ కోవలకు చెందిన పనిని ఉద్యోగి చేసినయెడల నియామకుడు అట్టి ఉద్యోగికి, అట్టి ప్రతియొక కోవకుచెందిన పనిని చేయుటకు పట్టిన సమయం విషయంలో అట్టి ప్రతియొక కోవకుచెందిన పని విషయంలో అమలునందున్న కనీసపు రేటు కంటె తక్కువకాని రేట్ల చొప్పున వేతనం చెల్లించవలెను. రెండు లేక అంతకు ఎక్కువ కోవలకు చెందిన పనికి వేతనాలు.

మాత్రానుపాతమైన పనికి కనీస కాలానుపాత రేటు వేతనాలు.

17. ఒక ఉద్యోగి ఈ చట్టము క్రింద కనీస మాత్రానుపాత రేటుకాక, కనీస కాలానుపాతరేటు నియతం చేయబడిన మాత్రానుపాతమైన పనిలో నియుక్తుడైన యెడల, నియామకుడు అట్టి ఉద్యోగికి, కనీస కాలానుపాత రేటుకు తక్కువకాని రేటు చొప్పున వేతనం చెల్లించవలెను.

రిజిస్టర్లు మరియు రికార్డుల నిర్వహణ.

18. (1) ప్రతి నియామకుడు, విహితపరచబడినట్టి రిజిష్టర్లను, మరియు రికార్డులను అట్టి ప్రరూపములో నిర్వహింపవలెను; వాటిలో తాను నియోగించిన ఉద్యోగులు వారు చేసిన పని, వారికి చెల్లించిన వేతనాలు, వారు ఇచ్చిన రసీదులు వీటన్నిటిని గూర్చిన వివరాలను మరియు విహితపరచినట్టి ఇతర వివరాలను వ్రాయవలెను.

(2) ప్రతి నియామకుడు, అనుసూచిత ఉద్యోగంలో ఉద్యోగులు నియుక్తులైయున్న ఫ్యాక్టరీ, కార్ఖానా, లేక స్థలంలో, లేక బయటి కార్మికుల విషయంలో, వారికి బయటి పని ఇవ్వడానికి ఉపయోగించెడి ఫ్యాక్టరీ, కార్ఖానా, లేక స్థలంలో, విహిత వివరాలతో విహిత ప్రరూపంలో నోటీసులను విహిత రీతిగా ప్రదర్శించవలెను.

(3) వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన ఏదేని అనుసూచిత ఉద్యోగంలో ఉద్యోగులకు వేతన పుస్తకాలు, లేక వేతన చీటీలు జారీచేయుటకు, ఈ చట్టం క్రింద చేసిన నియమాల ద్వారా సముచిత ప్రభుత్వం నిబంధన చేయవచ్చును, మరియు అట్టి వేతన పుస్తకాలలో లేక అట్టి వేతన చీటీలలో నియామకుడు గాని, అతని ఏజెంటుగాని నమోదులుచేసి, అధిప్రమాణీకరించవలసిన రీతిని విహితపరచవచ్చును.

ఇన్‌స్పెక్టర్లు.

19. (1) సముచిత ప్రభుత్వం, రాజపత్రంలో అధిసూచన ద్వారా, తాము సబబని తలచునట్టి వ్యక్తులను, ఈ చట్టము నిమిత్తం, ఇన్‌స్పెక్టర్లుగ నియమించవచ్చును; వారు ఏయే స్థానిక హద్దులలోపల తమ కృత్యములను నిర్వహించవలెనో ఆ స్థానిక హద్దులను నిశ్చయించవచ్చును.

(2) ఈ విషయంలో చేసిన ఏవేని నియమాలకు లోబడి, ఇన్‌స్పెక్టరు, తాను నియమించబడిన స్థానిక హద్దులలో–

(ఏ) ఈ చట్టము ద్వారా గాని ఈ చట్టము క్రింద గాని, ఈ చట్టము క్రింద చేయబడిన నియమాల ద్వారా గాని వాటి క్రింద గాని నిర్వహించుటకై, లేక ప్రదర్శించుటకై కోరబడిన ఏదేని రిజిష్టరును, వేతనాల రికార్డును, లేక నోటీసులను పరీక్షించు నిమిత్తం, ప్రభుత్వం యొక్క ఏదేని స్థానిక లేక ఇతర పబ్లికు ప్రాధికార సంస్థయొక్క సేవలో ఉన్న వ్యక్తులలో నుండి, తాము సబబని తలచు సహాయకులు (ఎవరేని ఉన్నచో) వారితో, ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగంలో ఉద్యోగులు నియుక్తులైయున్న, లేక బయటి కార్మికులకు పని బయటకు ఈయబడిన ఏవేని ఆవరణలు లేక స్థలంలో యుక్తమైన అన్నివేళలందు ప్రవేశించవచ్చును మరియు తనిఖీకై వాటిని దాఖలు చేయుమని కోరవచ్చును;

(బీ) అట్టి ఆవరణలోగాని, స్థలంలోగాని ఉన్నట్టి లేక అందులో నియుక్తుడైన ఉద్యోగియనిగాని, అందులో పని బయటకు ఈయబడిన ఉద్యోగియని గాని తాను విశ్వసించుటకు యుక్తమైన కారణం ఉన్నట్టి ఏ వ్యక్తినైనను పరీక్షించవచ్చును;

(సీ) బయటి పని ఇచ్చు ఏ వ్యక్తినైనను, ఏ బయటి కార్మికులనైనను పని ఎవరికి, ఎవరి కొరకు మరియు ఎవరి నుండి ఈయబడినదో లేక అందించబడినదో ఆ వ్యక్తుల పేర్లను మరియు చిరునామాలను గురించియు, ఆ పనికై చేయవలసిన చెల్లింపులను గురించియు అతడు ఈయగలిగెడి ఏదేని సమాచారమును ఈయ వలసినదిగా కోరవచ్చును;

(డీ) ఎవరేని నియామకుడు చేసినాడని తాను విశ్వసించుటకు కారణ మున్నట్టి ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమునకు సంబంధించినదని తాను భావించునట్టి రిజిష్టరును, వేతనాల రికార్డును లేక నోటీసులను లేక అందలి భాగములను అభిగ్రహించవచ్చును లేదా వాటి నకళ్ళు తీసికొనవచ్చును; మరియు

(ఈ) విహితపరచునట్టి ఇతర అధికారాలను వినియోగించవచ్చును.

(3) ప్రతి ఇన్‌స్పెక్టరును భారత శిక్షా స్మృతి భావపరిధిలో ఒక పబ్లికు సేవకుడుగా భావించవలెను. 1860 లోని 45 ...

(4) ఏదేని దస్తావేజును లేక వస్తువును దాఖలు చేయవలసినదిగా, లేక ఏదేని సమాచారమును ఈయవలసినదిగా, ఉపపరిచ్ఛేదం (2) క్రింద ఇన్‌స్పెక్టరుచే కోరబడిన వ్యక్తి, భారత శిక్షా స్మృతిలోని 175వ పరిచ్ఛేదం మరియు 176వ పరిచ్ఛేదంలోని భావపరిధిలో అట్లు చేయుటకు శాసనరీత్యా బద్ధుడైనట్లు భావించ వలెను.

20. (1) సముచిత ప్రభుత్వం ఎవరేని కార్మికుల నష్టపరిహారం కమీషనరును గాని, ఏదేని ప్రాంతానికి శ్రామిక (లేబరు) కమీషనరుగా కృత్యములను నిర్వర్తించు చున్న కేంద్ర ప్రభుత్వ అధికారిని ఎవరినైనను గాని, శ్రామిక (లేబరు) కమీషనరు హోదా కంటె తక్కువకాని హోదాగల రాజ్యప్రభుత్వ అధికారిని ఎవరినైనను గాని, సివిలు న్యాయస్థానపు న్యాయాధీశునిగా లేక వైతనిక మేజిస్ట్రేటుగా అనుభవం కలిగిన ఎవరేని ఇతర అధికారిని గాని, ఏదేని నిర్దిష్ట ప్రాంతంలో నియుక్తులైన లేక చెల్లింపు పొందుచుండెడి ఉద్యోగులకు వేతనాల కనీసపు రేటు కంటె తక్కువ చెల్లించి నందున ఏర్పడినట్టి, లేక 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (బీ) లేక ఖండం (సీ) క్రింద విశ్రాంతి దినములకు, లేక అట్టి దినములలో చేసిన పనికి ప్రతిమూల్యం లేక 14వ పరిచ్ఛేదం క్రింద అదనపు కాలపు రేటు ప్రకారం వేతనం చెల్లించు విషయంలో గాని ఏర్పడినట్టి క్లెయిములనన్నిటిని ఆకర్ణించి నిర్ణయము నొసగుటకు ఆ ప్రాంతపు ప్రాధికారిగా, రాజపత్రంలో అధిసూచన ద్వారా నియమించ వచ్చును. క్లెయిములు.

(2) ఎవరేని ఉద్యోగి ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన స్వభావంగల ఏదేని క్లెయిం కలిగియున్నయెడల, ఆ ఉద్యోగియే గాని, అతని తరఫున వ్యవహ రించుటకు వ్రాతమూలకంగా ప్రాధికారం పొందిన ఎవరేని న్యాయవాది, లేక రిజిస్టరైన కార్మిక సంఘంయొక్క అధికారిగాని, ఎవరేని ఇన్‌స్పెక్టరుగాని, ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమించబడిన ప్రాధికారి అనుజ్ఞతో వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తిగాని, ఉపపరిచ్ఛేదం (3) క్రింద ఆదేశం కొరకై అట్టి ప్రాధికారికి దరఖాస్తు పెట్టుకొనవచ్చును:

అయితే అట్టి ప్రతి దరఖాస్తు, కనీస వేతనం, లేదా ఇతర మొత్తం చెల్లింపదగిన తేదీనుండి ఆరుమాసాల లోపల పెట్టుకొనవలెను:

అంతేకాక ఏదేని దరఖాస్తు అట్టి కాలావధి లోపల పెట్టుకొనకుండుటకు చాలినంత కారణమున్నదని దరఖాస్తుదారు ఆ ప్రాధికారికి రూఢి చేసినపుడు ఆ దరఖాస్తును సదరు ఆరుమాసాల కాలావధి దాటిన తరువాత కూడ స్వీకరించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదం (2) క్రింద ఏదేని దరఖాస్తును గ్రహించినపుడు ఆ ప్రాధికారి దరఖాస్తుదారును మరియు నియామకుడిని ఆకర్ణించవలెను. లేక ఆకర్ణించబడుటకు వారికి అవకాశము నొసగవలెను. మరియు ఇంకను ఏదేని పరిశీలన జరుపుట ఆవశ్యకమని భావించినచో అట్టి పరిశీలన జరిపి, ఈ చట్టము క్రింద నియామకుడు గురియగునట్టి ఏదేని ఇతర శాస్తికి భంగము వాటిల్లకుండ,-

(i) వేతనాల కనీసపు రేట్ల కంటె తక్కువ చెల్లించినందున ఏర్పడిన క్లెయిం సందర్భంలో, ఉద్యోగికి చెల్లించవలసిన కనీస వేతనం వాస్తవంగా అతనికి చెల్లించిన మొత్తమునకు ఎంత మించియుండునో అంత మొత్తమును మరియు అంతకు పదిరెట్ల మొత్తమునకు మించకుండ ఆ ప్రాధికారి సబబని తలచునట్టి నష్ట పరిహారమును అతనికి చెల్లించవలెనని ఆదేశించవచ్చును;

(ii) ఏదేని ఇతర సందర్భంలో, ఉద్యోగికి చెల్లించవలసిన మొత్తమును, మరియు పది రూపాయలకు మించకుండ, ఆ ప్రాధికారి సబబని తలచునట్టి నష్ట పరిహారమును చెల్లించవలెనని ఆదేశించవచ్చును;

మరియు అట్లు మించియున్న మొత్తం గాని ఉద్యోగికి చెల్లించవలసిన మొత్తంగాని దరఖాస్తు పరిష్కరింపబడుటకు పూర్వమే నియామకుడు ఉద్యోగికి చెల్లించియుండిన సందర్భంలో, అట్టి నష్టపరిహారమును చెల్లించవలెనని ఆ ప్రాధికారి ఆదేశించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదం క్రింద ఏదేని దరఖాస్తు విద్వేషపూర్వకముగ లేక వేసరించుటకు పెట్టుకొనబడినదని, ఆ దరఖాస్తును ఆకర్ణించుచున్న ప్రాధికారి అభిప్రాయపడినచో, ఆ దరఖాస్తును పెట్టుకొనిన వ్యక్తి ఏబది రూపాయలకు మించని శాస్తిని నియామకునికి చెల్లించవలెనని ఆ ప్రాధికారి ఆదేశించవచ్చును.

(5) చెల్లించవలెనని ఈ పరిచ్ఛేదం క్రింద ఆదేశించిన ఏదేని మొత్తమును-

(ఏ) ఆ ప్రాధికారి ఒక మెజిస్ట్రేటు అయినచో, ఆ ప్రాధికారి ఒక మెజిస్ట్రేటుగా తాను విధించిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లు దానిని వసూలు చేయవచ్చును;

(బీ) ఆ ప్రాధికారి మెజిస్ట్రేటు కానిచో, ఆ ప్రాధికారి ఈ విషయంలో ఎవరికి దరఖాస్తు పెట్టుకొనునో అట్టి ఎవరేని మెజిస్ట్రేటు, తాను విధించిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లు దానిని వసూలు చేయవచ్చును.

(6) ఈ పరిచ్ఛేదం క్రింద ప్రాధికారి ఇచ్చిన ప్రతియొక ఆదేశం అంతిమమైయుండును.

(7) ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమించబడిన ప్రతి ప్రాధికారి, సాక్ష్యం తీసుకొనుటకు సాక్షులు హాజరగునట్లు చేయుటకు మరియు దస్తావేజు
1908 లోని 5. లను తప్పనిసరిగా దాఖలు చేయునట్లు చేయుటకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908

క్రింది సివిలు న్యాయస్థానానికి గల అన్ని అధికారాలను కలిగియుండును. అట్టి ప్రతి ప్రాధికారిని, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 లోని 195వ పరిచ్ఛేదం మరియు 35వ అధ్యాయం నిమిత్తం ఒక సివిలు న్యాయస్థానంగా భావించవలెను. 1898 లోని 5.

ఉద్యోగులు ఎంతమంది యైనను ఒకే దరఖాస్తు.

21. (1) నిహితపరచినట్టి నియమాలకులోబడి, వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగంలో నియుక్తులైన ఉద్యోగులు ఎంతమంది యైనను, వారి తరఫున లేక వారి విషయంలో, 20వ పరిచ్ఛేదం క్రింద ఒకే దరఖాస్తు పెట్టుకొనవచ్చును అట్టి సందర్భాలలో 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3) క్రింద అధినిర్ణయించదగు గరిష్ఠ నష్టపరిహారం సందర్భానుసారంగా, అట్లు మించియున్న మొత్తం రొక్కానికి పదిరెట్లకు లేక ఒక్కొక్కరికి పది రూపాయలకు మించరాదు.

(2) వేతనాల కనీసపు రేట్లు నియతం చేయబడిన అనుసూచిత ఉద్యోగుల విషయంలో, 20వ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తులు వేరువేరుగా పెట్టుకొనబడి అపరిష్కృతంగా ఉన్న అన్ని దరఖాస్తులను గురించియైనను, ఆ ప్రాధికారి, ఈ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద పెట్టుకొనబడిన ఒకే దరఖాస్తుగా చర్యతీసికొన వచ్చును. మరియు ఆ ఉపపరిచ్ఛేదపు నిబంధనలు తదనుసారంగా వర్తించును.

కొన్ని అపరాధములకు శాస్తులు.

22. ఏ నియోమకుడైనను–

(ఎ) ఎవరేని ఉద్యోగికి ఆ ఉద్యోగి పని కోవనుబట్టి నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లకంటె తక్కువ గాని ఈ చట్టంలోని నిబంధనల క్రింద అతనికి చెల్లించవలసిన మొత్తం కంటె తక్కువ గాని చెల్లించినయెడల, లేదా

(బీ) 13 పరిచ్ఛేదం క్రింద చేసిన ఏదేని నియమమును గాని ఆదేశమును గాని ఉల్లంఘించినయెడల;

అతడు ఆరుమాసాల దాక ఉండగల కాలావధికి కారావాసంతో గాని, ఐదు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో గాని, ఈ రెండింటితో గాని శిక్షింప దగియుండును:

అయితే, ఈ పరిచ్ఛేదం క్రింది అపరాధమునకై ఏదేని జుర్మానాను విధించుటలో న్యాయస్థానం, 20వ పరిచ్ఛేదం క్రింద తీసుకొనిన ఏదేని చర్యలో నిందితుడు చెల్లించవలెనని అదివరకే అధినిర్ణయించిన ఏదేని నష్టపరిహారపు మొత్తమును పరిగణనలోకి తీసుకొనవలెను.

ఇతర అపరాధముల శిక్షకొరకు సాధారణ నిబంధన.

22-ఎ. ఈ చట్టము యొక్క లేక ఈ చట్టము క్రింద చేసిన ఏదేని నియమం లేక ఆదేశం యొక్క ఏ నిబంధనను గాని ఉల్లంఘించు ఏ నియోమకు డైనను, ఈ చట్టము ద్వారా అట్టి ఉల్లంఘనకు ఇతర శాస్తి ఏదియు నిబంధించ బడనిచో, ఐదువందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపదగియుండును.

అపరాధముల సంజ్ఞానము.

22-బీ. (1) ఏ న్యాయస్థానం గాని–

(ఏ) 22వ పరిచ్ఛేదంలోని ఖండం (ఎ) క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై చేయబడు ఫిర్యాదును – అట్టి అపరాధమగు సంగతుల విషయంలో 20వ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తు పెట్టుకొనబడి, అది పూర్ణత: గాని భాగత: గాని

మంజూరు చేయబడి, ఫిర్యాదు చేయుటకు, సముచిత ప్రభుత్వం గాని, ఈ విషయంలో సముచిత ప్రభుత్వం ప్రాధికారమొసగిన అధికారిగాని మంజూరీ ఇచ్చిననే తప్ప,

(బీ) 22వ పరిచ్ఛేదంలోని ఖండం (బీ) క్రింది లేక 22-ఏ పరిచ్ఛేదం క్రింది అపరాధమునకై ఎవరేని వ్యక్తిపై చేయబడు ఫిర్యాదును - ఇన్‌స్పెక్టరు చేసిననే తప్ప లేక అతని మంజూరీతో చేయబడిన ఫిర్యాదుపై తప్ప-

సంజ్ఞానం చేయరాదు.

(2) ఏ న్యాయస్థానం గాని-

(ఏ) 22వ పరిచ్ఛేదంలోని ఖండం (ఏ), లేక ఖండం (బీ) క్రింది అపరాధమును - దానిని గూర్చిన ఫిర్యాదు, ఈ పరిచ్ఛేదం క్రింద మంజూరీ ఇచ్చిన ఒక మాసంలోపుగా చేయబడిననే తప్ప;

(బీ) 22-ఏ పరిచ్ఛేదం క్రింది అపరాధమును - దానిని గూర్చిన ఫిర్యాదు, ఆ అపరాధము ఏ తేదీన చేయబడినట్లు చెప్పబడినదో ఆ తేదీ నుండి ఆరు మాసాలలోపుగా చేయబడిననే తప్ప,

సంజ్ఞానం చేయరాదు.

కంపెనీలచే అపరాధములు.

22-సీ. (1) ఈ చట్టం క్రింద అపరాధంచేయు వ్యక్తి ఒక కంపెనీ అయినచో, ఆ అపరాధం జరిగిన సమయమున ఆ కంపెనీ వ్యవహార నిర్వహణ బాధ్యతకలిగి కంపెనీకి బాధ్యుడైయున్న ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీ కూడ ఆ అపరాధం చేసినట్లు భావించబడి, తదనుసారంగ చర్యలు జరుపబడి, శిక్షింప బడుటకు లోనైయుండును:

అయితే అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ ఆ అపరాధం జరిగినదని లేక అట్టి అపరాధ నివారణకై తాను తగిన జాగ్రత్త అంతయు వహించితినని రుజువు చేసినచో, ఈ పరిచ్ఛేదంలో నున్నదేదియు అట్టి ఎవరేని వ్యక్తిని ఈ చట్టంలో నిబంధించిన ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టం క్రింది అపరాధము ఒక కంపెనీ చేసియుండి, ఆ కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారియొక్క సమ్మతితో గాని మౌనానుకూలతతో గాని, లేక అతనికి ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యం వలన ఆ అపరాధము చేయబడినదని రుజువైనయెడల అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధమును చేసినట్లు భావించబడి, తదనుసారం చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదం నిమిత్తం-

(ఏ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము (బాడీ కార్పొరేటు) అని అర్థము; ఈ పదపరిధియందు ఫర్మ్ లేక వ్యక్తుల యొక్క ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బీ) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్ములోని భాగస్వామియని అర్థము;

22-డీ. ఈ చట్టము క్రింద ఉద్యోగి యొక్క కనీస వేతనాల మొత్తంగా నియామకుడు ఉద్యోగికి చెల్లించవలసిన, లేక ఈ చట్టము క్రింద గాని దీని క్రింద చేసిన ఏదేని నియమం లేక ఉత్తరువు క్రింద గాని అన్యథా ఉద్యోగికి చెల్లించవలసిన అన్ని మొత్తాలను - చెల్లించుటకు ముందే ఉద్యోగి మరణించినందున గాని అతని జాడ తెలియనందున గాని ఆ మొత్తాలు ఉద్యోగికి చెల్లింపబడియుండజాలనిచో లేక చెల్లింపబడజాలనిచో, విహిత ప్రాధికారి వద్ద డిపాజిటు చేయవలెను. అట్లు డిపాజిటు చేసిన డబ్బు విషయంలో ఆ ప్రాధికారి విహిత రీతిగా వ్యవహరించవలెను. ఉద్యోగులకు రావలసియుండి పంపిణీ కాని మొత్తాల చెల్లింపు.

22-ఈ. సముచిత ప్రభుత్వంతో చేసుకొన్న కాంట్రాక్టును తగురీతిగా నిర్వర్తించుటకు ప్రతిభూతిగా (సెక్యూరిటీగా) నియామకుడు ఆ ప్రభుత్వం వద్ద డిపాజిటు చేసిన ఏదేని మొత్తం, మరియు అట్టి కాంట్రాక్టు విషయంలో ఆ ప్రభుత్వం నుండి అట్టి నియామకునికి రావలసిన ఏదేని ఇతర మొత్తం,- పైన తెలిపిన కాంట్రాక్టుకు సంబంధించి నియుక్తుడైన ఎవరేని ఉద్యోగిపట్ల నియామకునికి ఏర్పడిన ఏదేని ఋణంగాని, దాయిత్వం గాని కానట్టి - నియామకునికి ఏర్పడిన ఏదేని ఋణం, లేక దాయిత్వం విషయంలో ఏ న్యాయస్థానం యొక్క యైనను ఏదేని డిక్రీ లేక ఉత్తరువు క్రింద జప్తుకు లోనుకాదు. ప్రభుత్వం వద్ద గల నియామకుని ఆస్తులకు జప్తు నుండి రక్షణ.

22-యఫ్. (1) వేతనాల చెల్లింపు చట్టము, 1936లో ఏమియున్నప్పటికిని సముచిత ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, ఉపపరిచ్ఛేదం (2) యొక్క నిబంధనలకు లోబడి, సదరు చట్టపు నిబంధనలన్ని గాని, వాటిలో ఏవేని గాని అట్టి అధిసూచనలో నిర్దిష్టపరచినట్టి మార్పులు ఏవేని ఉన్నచో అట్టి మార్పులతో అధిసూచనలో నిర్దిష్టపరచినట్టి అనుసూచిత ఉద్యోగాలలోని ఉద్యోగులకు చెల్లించవలసిన వేతనాలకు వర్తింపవలెనని ఆదేశించవచ్చును. వేతనాల చెల్లింపు చట్టము, 1936 అనుసూచిత ఉద్యోగాలకు వర్తింపుట. 1936 లోని 4.

(2) సదరు చట్టపు నిబంధనలన్ని గాని వాటిలో ఏవేని గాని ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఏదేని అనుసూచిత ఉద్యోగంలోని ఉద్యోగులకు చెల్లించవలసిన వేతనాలకు వర్తింపజేయబడినయెడల, ఈ చట్టము క్రింద నియమించిన ఇన్‌స్పెక్టరును, అతని అధికారిత యొక్క స్థానిక హద్దుల లోపల అట్లు వర్తింపచేసిన నిబంధనలను అమలు జేయుట కొరకైన ఇన్‌స్పెక్టరుగా భావించవలెను.

23. నియామకునిపై ఈ చట్టానికి విరుద్ధమైన అపరాధం ఆరోపించబడిన యెడల, అతడు తగురీతిగా ఫిర్యాదుచేసి, వాస్తవమైన అపరాధియని ఎవరేని ఇతర వ్యక్తిపై ఆరోపణచేయుచో అట్టి ఇతర వ్యక్తిని, ఆ ఆరోపణను ఆకర్ణించుటకు నియతం చేసిన సమయమున న్యాయస్థానం సముక్షమునకు రప్పించుటకు అతనికి హక్కు ఉండును; ఆ అపరాధం చేయబడినట్లు రుజువైన పిమ్మట, నియామకుడు- కొన్ని సందర్భాలలో దాయిత్వం నుండి నియామకుని మినహాయించుట.

(ఏ) చట్టాన్ని అమలుపరచుటకు తాను తగు జాగ్రత్తవహించితిననియు;

(బీ) సదరు ఇతర వ్యక్తి ప్రసక్తిలోనున్నట్టి అపరాధమును తనకు తెలియకుండను, తన సమ్మతిగాని, మౌనానుకూలతగాని లేకుండను చేసినాడనియు

న్యాయస్థానమునకు రూఢియగునట్లు రుజువుచేసినయెడల, అట్టి ఇతర వ్యక్తిపై ఆ అపరాధమునకై దోషస్థాపన చేయవలెను మరియు అతడే నియామకుడు

అయియుండిన ఎట్లో అట్లే అటువంటి శిక్షకే అతడు పాత్రుడగును. మరియు నియామకుడు ఉన్మోచితుడగును:

అయితే, పైన చెప్పినట్లు రుజువుచేయుటలో నియామకుడిని ప్రమాణము చేయించి పరీక్షించవచ్చును. మరియు నియామకుని యొక్క లేక అతని సాక్షియొక్క సాక్ష్యమేదేని ఉన్నచో, ఆ సాక్ష్యము వాస్తవిక అపరాధియని ఆ నియామకుడు ఏ వ్యక్తిపై ఆరోపణ చేయునో ఆ వ్యక్తిచే లేక అతని తరఫున మరియు ప్రాసిక్యూషనుచే అడ్డు పరీక్షకు లోబడియుండును.

దావాలకు అడ్డంకి.

24. వేతనం వసూలు చేయుటకు క్లెయించేసిన మొత్తం–

(ఏ) 20వ పరిచ్ఛేదం క్రింద వాదిచేగాని, అతని తరఫునగాని పెట్టుకొన బడిన దరఖాస్తులో విషయ వస్తువుగా ఉన్నంతమేరకు, లేక

(బీ) ఆ పరిచ్ఛేదం క్రింద వాదికి అనుకూలంగా ఇచ్చిన ఆదేశంలో విషయ వస్తువుగా ఉన్నంతమేరకు, లేక

(సీ) ఆ పరిచ్ఛేదం క్రింది ఏదేని చర్యలో వాదికి చెల్లించవలసినదికాదని న్యాయనిర్ణయం చేయబడినంతమేరకు, లేక;

(డీ) ఆ పరిచ్ఛేదం క్రింద దరఖాస్తు ద్వారా వసూలు చేయదగియుండి నంతమేరకు,–

అందుకొరకైన ఏ దావాను గాని ఏ న్యాయస్థానమైనను గ్రహించరాదు.

కాంట్రాక్టు ద్వారా వదులుకొనుట.

25. ఎవరేని ఉద్యోగి, వేతనాల కనీసపు రేటకై తనకు గల హక్కును, లేక ఈ చట్టము క్రింద తనకు ప్రాప్తించిన ఏదేని విశేషాధికారమును లేక రాయితీని వదులుకొనుచు లేక తగ్గించుకొనుచు చేసికొనిన ఏదేని కాంట్రాక్టుగాని కరారుగాని, అది ఈ చట్ట ప్రారంభమునకు పూర్వమే చేసికొనినదైనను తరువాత చేసికొనిన దైనను, ఈ చట్టము క్రింద నియతం చేసిన వేతనాల కనీసపు రేటును తగ్గించు చున్నట్లు తాత్పర్యమగునంతమేరకు ప్రభావశూన్యమైనదగును.

మినహాయింపులు వినాయింపులు.

26. సముచిత ప్రభుత్వం, తాము విధించుట సబబని తలచునట్టి షరతులేవేని ఉన్నచో వాటికి లోబడి ఈ చట్టపు నిబంధనలు అశక్తులైన ఉద్యోగులకు చెల్లింప దగిన వేతనాల విషయంలో వర్తించవని ఆదేశించవచ్చును.

(2) సముచిత ప్రభుత్వం, ప్రత్యేక కారణాలనుబట్టి, సబబని తాము తలచినచో, రాజపత్రంలో అధిసూచన ద్వారా, తాము నిర్దిష్టపరచునట్టి షరతులకు లోబడి అట్టి కాలావధికి ఈ చట్టపు నిబంధనలు, లేక వాటిలో ఏవేని అనుసూచిత ఉద్యోగంలో దేనిలోనైనను నియుక్తులైన ఉద్యోగులందరికి, లేక ఏదేని వర్గమునకు చెందిన ఉద్యోగులకు లేక అనుసూచిత ఉద్యోగం సాగింపబడెడి ఏ ప్రాంతానికైనను వర్తించవని ఆదేశించవచ్చును.

(2-ఏ) సాధారణంగా ఏదేని అనుసూచిత ఉద్యోగంలో గాని ఒక స్థానిక ప్రాంతంలోని ఏదేని అనుసూచిత ఉద్యోగంలో గాని ఏదేని వర్గమునకు చెందిన ఉద్యోగులకు లేక ఒక అనుసూచిత ఉద్యోగంలో ఏదేని వ్యవస్థకు లేక అట్టి వ్యవస్థలోని భాగమునకు వర్తించెడి సేవా నిబంధనలు మరియు షరతుల దృష్ట్యా,

అట్టి వర్గమునకు చెందిన ఉద్యోగుల్లో లేక అట్టి వ్యవస్థలోని లేక అట్టి వ్యవస్థ భాగంలోని ఉద్యోగుల్లో ఈ విషయంలో విహితపరచినట్టి పరిమితికి మించి వేతనాలు పొందుచున్న ఉద్యోగుల విషయంలో, కనీస వేతనాలను నియతం చేయుట ఆవశ్యకం కాదని సముచిత ప్రభుత్వం అభిప్రాయపడినచో, ఆ ప్రభుత్వం విధించుట సబబని తలచునట్టి షరతులు ఏవేని ఉన్నచో వాటికి లోబడి, అట్టి ఉద్యోగుల విషయంలో ఈ చట్టపు నిబంధనలు గాని, వాటిలో ఏవేని గాని వర్తించవని రాజపత్రంలో అధిసూచన ద్వారా ఆదేశించవచ్చును.

(3) ఎవరేని నియామకుడు తనతో నివసించుచుండి తనపై ఆధారపడి యున్న తన కుటుంబ సభ్యునికి చెల్లించవలసిన వేతనాలకు ఈ చట్టంలో నున్నదేదియు వర్తించదు.

విశదీకరణము:– ఈ ఉపపరిచ్ఛేదంలో, నియామకుని కుటుంబ సభ్యుడు అను పదబంధ పరిధిలో, అతని భార్య లేక ఆమె భర్త, లేక బిడ్డ, లేక తల్లి/తండ్రి, లేక సోదరుడు లేక సోదరి చేరియున్నట్లు భావింపవలెను.

27. సముచిత ప్రభుత్వం, ఈ చట్టము క్రింద వేతనాల కనీసపు రేట్లను నియతం చేయవలెనని తాము అభిప్రాయపడునట్టి ఏదేని అనుసూచిత ఉద్యోగమును అనుసూచిలోని ఏ భాగమునందైనను చేర్చు ఉద్దేశము తమకు గలదని మూడు మాసాలకు తక్కువ కాకుండ రాజపత్రంలో అధిసూచన ద్వారా నోటీసును ఇచ్చి అటువంటి అధిసూచన ద్వారా ఆ ఉద్యోగమును అట్లు అనుసూచిలో చేర్చవచ్చును; అటుపైన, రాజ్యమునకు వర్తించుటలో ఆ అనుసూచిని ఆ ప్రకారం సవరింప బడినదిగా భావించవలెను.

అనుసూచిలో చేర్పులు చేయుటకు రాజ్య ప్రభుత్వమునకు అధికారము.

28. కేంద్ర ప్రభుత్వం, ఏదేని రాజ్యంలో ఈ చట్టపు అమలును గూర్చి ఆ రాజ్య ప్రభుత్వమునకు ఆదేశాలు ఈయవచ్చును.

ఆదేశాలు ఇచ్చుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

29. ముందుగా ప్రచురించవలెనను షరతుకు లోబడి, కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, కేంద్ర సలహా బోర్డు సభ్యుల పదవీ కాలావధిని కార్యకలాప నిర్వహణలో అనుసరించవలసిన ప్రక్రియను, వోటుచేయు పద్ధతిని, సభ్యత్వంలో ఆకస్మిక ఖాళీలను భర్తీచేయు రీతిని, కార్యకలాపాలు జరుపుటకు కోరంను విహితపరచుచు నియమాలు చేయవచ్చును.

నియమాలు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

30. (1) ముందుగా ప్రచురించవలెనను షరతుకు లోబడి, సముచిత ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా ఈ చట్ట ప్రయోజనాలను నెరవేర్చుటకై, నియమాలు చేయవచ్చును.

నియమాలు చేయుటకు సముచిత ప్రభుత్వమునకు అధికారము.

(2) పై అధికారం యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండ, అట్టి నియమాలలో–

(ఏ) సభ్యుల పదవీ కాలావధిని, కార్యకలాప నిర్వహణలో అనుసరించ వలసిన ప్రక్రియను, వోటుచేయు పద్ధతిని, సభ్యత్వంలో ఆకస్మిక ఖాళీలను భర్తీ చేయు రీతిని, మరియు కమిటీల, సబ్–కమిటీల, మరియు సలహా బోర్డు యొక్క కార్యకలాపాలు జరుపుటకు ఉండవలసిన కోరంను విహితపరచవచ్చును;

(బీ) సాక్షులను సమనుచేయు పద్ధతిని, కమిటీల, సబ్-కమిటీల మరియు సలహా బోర్డు సమక్షంలో జరుగుచున్న పరిశీలన విషయ వస్తువుకు సంబంధించిన దస్తావేజులను దాఖలుచేయు పద్ధతిని విహితపరచవచ్చును;

(సీ) వస్తురూపంలోని వేతనాల యొక్కయు రాయితీ రేట్లకు ఆవశ్యక వస్తువులను సరఫరాచేయు విషయంలో రాయితీల యొక్కయు నగదు విలువను లెక్కకట్టు పద్ధతిని విహితపరచవచ్చును;

(డీ) వేతనాల చెల్లింపు సమయమును మరియు షరతులను, వేతనాల నుండి పట్టుకొనదగిన వాటిని విహితపరచవచ్చును;

(ఈ) ఈ చట్టము క్రింద నియతం చేసిన వేతనాల కనీసపు రేట్లకు తగినంత ప్రచారమిచ్చుట కొరకు నిబంధన చేయవచ్చును;

(యఫ్) ప్రతి ఏడు దినముల కాలావధిలో ఒక విశ్రాంతి దినము ఉండవలెననియు, అట్టి దినానికి సంబంధించి ప్రతిమూల్యం చెల్లింపవలెనని నిబంధన చేయవచ్చును;

(జీ) ఒక మామూలు పని దినం అగుటకు పని గంటల సంఖ్యను విహిత పరచవచ్చును;

(హెచ్) ఒక మామూలు పని దినం అగుటకు కావలసినన్ని గంటల కంటే తక్కువ కాలానికి నియుక్తుడైన ఎవరేని ఉద్యోగికి ఏ సందర్భాలలో మరియు ఏ పరిస్థితుల్లో మామూలు పూర్తి పని దినం వేతనం పొందుటకు హక్కు ఉండునో, విహితపరచవచ్చును;

(ఐ) నిర్వహింపవలసిన రిజిస్టర్లు మరియు రికార్డుల ప్రరూపమును, అట్టి రిజిస్టర్లలోను, రికార్డులలోను నమోదు చేయవలసిన వివరణలను విహితపరచ వచ్చును.

(జే) వేతన పుస్తకాలను, వేతన చీట్లను జారీచేయుటకు నిబంధన చేయవచ్చును; వేతన పుస్తకాలలోను, వేతన చీట్లలోను నమోదులు చేయవలసిన మరియు వాటిని అధిప్రమాణీకరించవలసిన రీతిని విహితపరచవచ్చును;

(కే) ఈ చట్టము నిమిత్తం ఇన్‌స్పెక్టర్ల అధికారాలను విహితపరచ వచ్చును;

(యల్) 20వ పరిచ్ఛేదం క్రింది చర్యలలో అనుమతించదగిన ఖర్చుల శ్రేణిని (స్కేలును) క్రమబద్ధం చేయవచ్చును;

(యన్) 20వ పరిచ్ఛేదం క్రింది చర్యల విషయంలో చెల్లించవలసిన న్యాయస్థాన ఫీజు మొత్తమును విహితపరచవచ్చును.

(యమ్) విహితపరచవలసిన, లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయం కొరకు నిబంధన చేయవచ్చును;

30-ఏ. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట, వీలైనంత శీఘ్రంగా పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తం ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనం సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములో గాని, వరుసగావచ్చు రెండు అధివేశనములలో గాని చేరియుండవచ్చును; అట్లు దానిని ఉంచిన అధివేశనంగాని, దానికి వెనువెంటనే వచ్చు అధివేశనంగాని ముగియుటకు పూర్వమే ఆ నియమంలో ఏదేని మార్పుచేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమం చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమం అట్లు మార్పుచేసిన రూపంలో మాత్రమే ప్రభావం కలిగి యుండును, లేక సందర్భానుసారంగా, ప్రభావరహితమై ఉండును. అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వం ఆ నియమం క్రింద చేసి యుండిన దేని శాసనమాన్యతకైనను భంగం కలిగించదు. కేంద్ర ప్రభుత్వం చేసిన నియమాలను పార్లమెంటు సమక్షంలో ఉంచవలసి యుండుట.

31. (ఏ) 1952 ఏప్రిల్ 1వ దినమున ప్రారంభమై, కనీస వేతనాల (సవరణ) చట్టము, 1954 ప్రారంభమైన తేదీతో అంతమగు; లేక కొన్ని వేతనాల కనీసపు రేట్లను నియతంచేయుటను శాసనమాన్య మొనర్చుట. 1954 లోని 26.

(బీ) 1954 డిసెంబరు 31వ దినమున ప్రారంభమై, కనీస వేతనాల (సవరణ) చట్టము, 1957 ప్రారంభమైన తేదీతో అంతమగు; లేక 1957 లోని 30.

(సీ) 1959 డిసెంబరు 31వ దినమున ప్రారంభమై, కనీస వేతనాల (సవరణ) చట్టము, 1961 ప్రారంభమైన తేదీతో అంతమగు 1961 లోని 31.

కాలావధిలో సముచిత ప్రభుత్వం, అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదేని ఉద్యోగంలో నియుక్తులైన ఉద్యోగులకు చెల్లింపదగినవిగా వేతనాల కనీసపు రేట్లను, సందర్భానుసారంగా, కనీస వేతనాల (సవరణ) చట్టము, 1954 లేక కనీస వేతనాల (సవరణ) చట్టము, 1957 లేదా కనీస వేతనాల (సవరణ) చట్టము, 1961, ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వం అములులోనున్న 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (ఏ) క్రింద నియతం చేయబడుచుండినవను విశ్వాసంతో లేక అట్లు తాత్పర్యమగు విశ్వాసంతో నియతం చేసినయెడల, అట్టి రేట్లను శాసనము ననుసరించి నియతం చేసినట్లు భావించవలెను; ఆ రేట్లు నియతం చేసిన సమయానికి ఆ ఖండంలో తన్నిమిత్తం నిర్దిష్టపరచిన సంబద్ధమైన తేదీ ముగిసినదను ఆధారంపై మాత్రమే ఏ న్యాయస్థానంలోను ప్రశ్నార్హం కారాదు: 1954 లోని 26. 1957 లోని 30.

అయితే, ఈ పరిచ్ఛేదంలో ఉన్నదేదియు, ఏ వ్యక్తియైనను, ఈ పరిచ్ఛేదంలో నిర్దిష్టపరచిన ఏదేని కాలావధిలో, తన ఉద్యోగులలో ఎవరికైనను, ఈ పరిచ్ఛేదంలో నిర్దేశించిన వేతనాల కనీసపు రేట్లకంటె తక్కువ మొత్తమును వేతనంగా చెల్లించినాడను కారణమునగాని, పైన తెల్పినట్టి కాలావధిలో 13వ పరిచ్ఛేదం క్రింద జారీ అయిన ఏదేని ఆదేశమును, లేక నియమమును పాటించలేదను కారణమున గాని అట్టి వ్యక్తిని ఏదేని శిక్షకు లేక, శాస్తికి గురిచేయునట్లు విస్తరించదు, లేక అట్లు విస్తరించు నదిగా అన్వయించబడరాదు.

## అనుసూచి

(పరిచ్ఛేదములు.2 (జీ) మరియు 27 చూడుడు)

### భాగము - 1

1. ఏదేని ఉన్ని తివాసీలు తయారుచేయు లేక శాల్వాలు నేయునట్టి స్థాపనలో ఉద్యోగము;

2. ఏదేని బియ్యపు మిల్లు, పిండిమిల్లు లేక పప్పుల మిల్లులో ఉద్యోగము;

3. ఏదేని పొగాకు (బీడీ తయారీతో సహా) కార్ఖానాలో ఉద్యోగము;

4. ఏదేని తోటలో, అనగా సింకోనా, రబ్బరు, తేయాకు, లేక కాఫీతోటల పెంపకం నిమిత్తం ఏదేని ఎస్టేటులో ఉద్యోగము;

5. ఏదేని నూనెమిల్లులో ఉద్యోగము;

6. ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ క్రింద ఉద్యోగము;

7. రోడ్ల నిర్మాణము లేక నిర్వహణలో లేక భవన నిర్మాణ కార్యకలాపాలలో ఉద్యోగము;

8. రాతిని పగలగొట్టు, లేక రాతిని నలగగొట్టు పనిలో ఉద్యోగము;

9. ఏదేని లక్క కార్ఖానాలో ఉద్యోగము;

10. ఏదేని అభ్రకపు కర్మాగారంలో ఉద్యోగము;

11. సార్వజనిక మోటారు రవాణాలో ఉద్యోగము;

12. తోళ్లశుద్ధి, మరియు తోళ్ల కార్ఖానాలో ఉద్యోగము;
జిప్సం గనులలో ఉద్యోగము;
బారైటిస్ గనులలో ఉద్యోగము;
బాక్సైయిటు గనులలో ఉద్యోగము;
మాంగనీసు గనులలో ఉద్యోగము;
భవన నిర్వహణలో ఉద్యోగము మరియు రన్‌వేల నిర్మాణం;
మరియు నిర్వహణలో ఉద్యోగము;
పింగాణి మట్టి గనులలో ఉద్యోగము;
క్యానైటు గనులలో ఉద్యోగము;
రాగి గనులలో ఉద్యోగము;
1952 లోని 35. గనుల చట్టము, 1952 క్రిందికి వచ్చు మట్టి గనులలో ఉద్యోగము;
1952 లోని 35. గనుల చట్టము, 1952 క్రిందికి వచ్చు మెగ్నిస్టైటు గనులలో ఉద్యోగము;
తెల్లమట్టి గనులలో ఉద్యోగము;
రాతి గనులలో ఉద్యోగము;

## భాగము -2

వ్యవసాయంలో – అనగా, భూమిని సాగుచేయడం మరియు దున్నడం, పాడిపరిశ్రమ, ఏదేని వ్యవసాయ లేక ఉద్యానవన సంబంధమైన వస్తువులను ఉత్పత్తి చేయడం, సాగుచేయడం, వాటిని పెంపడం మరియు కోయడం, పశుగణ పెంపకం, తేనేటీగల లేక కోళ్ల పెంపకం మరియు (ఏదేని అటవీ సంబంధమైన లేక కలప సంబంధమైన కార్యకలాపాలు మరియు వ్యవసాయోత్పత్తులను మార్కెటుకు సిద్ధం చేయడం, మరియు నిల్వచేయడానికి గాని, మార్కెటు చేయడానికి గాని, మార్కెటు వరకు రవాణా చేయుటకై తీసికొనిపోవడానికి గాని వాటిని అప్పగించుటతోసహా) వ్యవసాయదారుగాని, వ్యవసాయ క్షేత్రంపైగాని వ్యవసాయ కార్యకలాపానికి అనుషంగికమైనదిగ లేక వ్యవసాయ కార్యకలాపంతోపాటు రివాజుగా నిర్వర్తించెడి ఏదేని పనితోసహా ఏ రకపుదైనను వ్యవసాయపు పనిలో ఉద్యోగమని అర్థము;

కె. ఎల్. మోహన్ పూరియ,
కార్యదర్శి, భారత ప్రభుత్వము